www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 15 నవంబర్ 2025

5



రెజ్లింగ్ పోటీల్లో విద్యార్థినికి గోల్డ్‌మెడల్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఇటీవల విజయవాడలో జరిగిన అండర్-14 రాష్ట్రస్థాయి 69వ రెజ్లింగ్ పోటీల్లో ముమ్మిడివరం డాక్టర్ బిఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని విబిఎస్ఎన్.సాహితీ మొదటి స్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థి సాహితీని ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు శుక్రవారం అభినందించారు. త్వరలో ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయ పోటీలలో మెరుగైన ప్రదర్శన కనబరిచి ఈ ప్రాంతానికి పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.


సాహితీని అభినందిస్తున్న ఎంఎల్ఎ సుబ్బరాజు

వణికిస్తున్న చలి పులి

- అంతకంతకూ పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- ఆరోగ్యం పట్ల జాగ్రత్త తప్పనిసరి
- ఆస్తమా, దీర్ఘకాల రోగులపై తీవ్ర ప్రభావం
- ముందుజాగ్రత్తలతో ఉపశమనం

ప్రజాశక్తి - రాజోలు

చలి తీవ్రత పెరుగుతూ ప్రజలను గజగజ వణికిస్తున్నది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు అంతకంతకూ పడిపోతుండడంతో ఇటు ఆరోగ్యంపై ప్రభావం పడుతున్నది. గత ఐదు రోజులుగా చలిగాలుల ప్రభావం ఎక్కువ కావడంతో ఇటు పల్లె, పట్టణ ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకొని వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులతో పాటు ఆస్తమా, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి ఇబ్బందులు తప్పడం లేదు. ఈ సీజన్‌లో వచ్చే జ్వరం, జలుబు, దగ్గుతో, ఇతర ఫ్లూల కారణంగా దవాఖానాల చుట్టూ తిరుగాల్సి వస్తోంది. ముందుజాగ్రతలు తీసుకోవడంతో పాటు ఆహార నియమాలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

ఉదయం 8గంటల వరకు పొగమంచు

చలిగాలుల ప్రభావంతో రాత్రితో పాటు పగటి ఉష్ణోగ్రతలు సైతం పడిపోతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచి ఉష్ణోగ్రతలు క్రమక్రమంగా తగ్గుతూ తెల్లవారుజామున 3గంటల వరకు అత్యల్ప స్థాయికి చేరుకుంటున్నాయి. సాధారణంగా పగటిపూట ఉష్ణోగ్రతలు 30 నుంచి 40 డిగ్రీలు ఉండాల్సి ఉండగా 15 నుంచి 20 డిగ్రీలకు తగ్గుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రత మరీ తక్కువగా నమోదవుతున్నది. ముందస్తు జాగ్రత్తలతోనే ఉపశమనం లభిస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నారులకు జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చలి బారిన పడకుండా స్వెటర్లు తొడిగించాలని, వేడి నీటితో స్నానం చేయించాలని, దూర ప్రయాణాలు తగ్గించుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గుండె సంబంధ వ్యాధులున్న వారు, గుండె ఆపరేషన్ చేయించుకున్న వారు వాకింగ్ జోలికి వెళ్లొద్దని, చలికాలంలో ఎక్కువగా తిరిగితే రక్తనాళాలు గడ్డ కట్టి గుండెపోటు వచ్చే అవకాశాలు ఉన్నాయని, బిపి, షుగర్ ఉన్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆస్తమా ఉన్న వారు నిత్యం వాడే మందులను అందుబాటులో ఉంచుకోవాలని, చల్లగాలి తగలకుండా చూసుకోవాలని, చర్మం పొడి బారకుండా ఉండేందుకు గ్లిజరిన్ సబ్బులను వాడాలని వైద్యులు సూచిస్తున్నారు.

తగ్గుముఖం పడుతున్న ఉష్ణోగ్రతలు

ఐదు రోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో జనం గజగజ వణుకుతున్నారు. కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. చల్లగాలులు వీస్తున్నాయి. చలికి జనం బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం


రాజోలు రహదారిపై కమ్మేసిన మంచు

చలితీవ్రతతో పాటు పొగ మంచు కమ్ముకుంటోంది. కోనసీమ జిల్లాలో బుధవారం కనిష్ట ఉష్ణోగ్రత 22 డిగ్రీలుగా నమోదైంది. ఈ నేపథ్యంలో చలి నుంచి రక్షణ పొందేందుకు జనం ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. స్వెటర్లు, మఫ్లర్లు ధరించడం, మంట కాచుకోవడం చేస్తున్నారు. సాయంత్రం ఆరు గంటల నుంచి ఉదయం ఎనిమిది గంటల వరకు బయట తిరగలేని పరిస్థితి నెలకొంది.

ప్రయాణికులకు తప్పని వెతలు

ఉదయం వేళల్లో రహదారులన్నీ పొగమంచు కప్పుకోవడంతో.. ప్రయాణికులు తమ రాకపోకలకు ఇబ్బంది పడుతోన్నారు. ప్రతి రోజూ ఉదయం నుంచే శీతల గాలులు మొదలవుతున్నాయి. సాయంత్రం 6 గంటల తర్వాత చలి తీవ్రత క్రమ క్రమంగా పెరుగుతోంది. దీంతో త్వరగానే పనులు ముగించుకుని ఇంటికే పరిమితమవుతున్నారు. ఉదయం 9 గంటల వరకు జనం బయటకు వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, పాల వ్యాపారులు, మార్నింగ్ వాక్‌చేస్తున్న వారు చలి తీవ్రతతో అవస్థకు గురవుతున్నారు. చలికాలంలో ఉదయం లేవగానే కొందరిలో ఒళ్లు, కీళ్ల నొప్పులు ఎక్కువగా ఉంటాయి. కాళ్లు, చేతులకు అవసరమైన రక్తం సరఫరా కాకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తుతుందని వైద్యులు చెబుతున్నారు. చలికాలంలో ఊపిరితిత్తులు, గుండె వంటి భాగాలకు ఎక్కువగా రక్త సరఫరా జరుగుతుంది. కాళ్లు, చేతులు, భుజాలు, కీళ్లకు తగినంత రక్తం సరఫరా కాదు. ఫలితంగా కీళ్లు బిగుసుకుపోయి నొప్పి వస్తాయి.

ఉపశమనం

ఉదయం లేవగానే కాళ్లూ చేతులూ ఆడించాలి. ఇంటిలోనైనా కనీసం అరగంట సేపు వ్యాయామం చేయాలి. తగినంత నీరు తాగాలి. దీని వల్ల కీళ్లు తేలికగా కదలడానికి అవకాశం ఉంటుంది. కీళ్ల నొప్పులకు మందులను వాడుతుంటే నిర్లక్ష్యం చేయకుండా కొనసాగించాలి. గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. చేతికి గ్లౌజులు, పాదాలకు సాక్స్‌లు వేసుకోవాలి.

వింటర్ వాకింగ్‌తో ప్రయోజనాలు

మంచి ఆరోగ్యం కోసం ప్రతి రోజూ వాకింగ్ చేయడం చాలా మంచిది. అయితే వాకింగ్ కాస్త వేగంగా ఉంటే ఆరోగ్యానికి మరింత మంచిది. శీతాకాలం వల్ల చాలా మంది వాకింగ్‌ను అశ్రద్ధ చేస్తుంటారు. అలా చేయకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకొని వింటర్‌లోనూ వాకింగ్ చేస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని చెబుతున్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి

చలికాలంలో ముందస్తు జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి. ఉష్ణోగ్రతలు తగ్గుతున్న కొద్దీ వాతావరణ మార్పులతో వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా అన్ని పిహెచ్‌సిలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు గోరువెచ్చని నీటినే తాగించాలి. ఐక్రీంలు, కూల్‌డ్రింక్స్ ఇవ్వొద్దు. జంక్‌ఫుడ్, కొలెస్ట్రాల్ పెంచే ఆహారాలకు దూరంగా ఉండాలి. చలికాలంలో ఎక్కువగా గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. ధూమపానం, మద్యపానం, మాంసానికి దూరంగా ఉండాలి. 20ఏళ్లు దాటిన వారు లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్ చేయించుకోవాలి. రోజూ వ్యాయమం తప్పనిసరి.

- డాక్టర్ మోకా ప్రసాదరావు, ప్రముఖ వైద్యులు, రాజోలు

ఆలయాల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలి

కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో కార్తీకమాసం చివరి సోమవారం యాత్రికుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని శివాలయాలు వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ జిల్లా ఆర్ మహేష్ కుమార్ అన్నారు. జిల్లాలో ప్రముఖ దేవాలయాలలో యాత్రికుల రద్దీ నియంత్రణ, దైవ దర్శనానికి క్యూలైన్ల ఏర్పాటు ద్వారా కంట్రోలింగ్,శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పోలీసులు, రెవెన్యూ, వైద్యులు, వాలం టీర్లు కలిసి సమన్వయం పనిచేయడం కీలకమని శాంతి భద్రతల కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా శాంతిభద్రతల కమిటీ సమా వేశంకలెక్టర్ అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కార్తీక మాసం చివరి సోమవారం భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. శివాల యాలు వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా ఈ నెల 26వ తేదీ సుబ్రహ్మణ్యేశ్వర షష్టి సందర్భంగా రాజోలు మండలం కడలి గ్రామంలో వేంచేసియున్న కపోతేశ్వర స్వామి ఆలయంలో షష్టి ఉత్సవాలు ఘనంగా నిర్వహించే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా కూడా శాంతి భద్రతల పరిరక్షణ కమిటీ పూర్తి సమన్వయం వహించి ఉత్స వాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒలు కె.మాధవి, పి. శ్రీకర్, డి.అఖిల, జిల్లాస్థాయి ఫీస్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

మధుమేహంపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల పరిధి అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం మధుమేహ వ్యాధిపై అవగాహన ర్యాలీ, సమావేశం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ పిఎన్. ఎస్‌డి.రత్నకుమారి మాట్లాడుతూ మధుమేహం అనేది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరిగే ఒక జీవక్రియ వ్యాధి అన్నారు. ఇన్సులిన్ అనే హార్మోన్ సరిగా పనిచేయనప్పుడు, ఉత్పత్తి కానప్పుడు ఇది సంభవిస్తుందని తెలిపారు మధుమేహాన్ని అదుపులో ఉంచుకోకపోతే అనారోగ్య సమస్యలకు దారితీయ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, డిప్యూటీ హెచ్ఇఒ బి.రామారావు, హెల్త్ విజిటర్ టి.మేరీమణి, సూపర్‌వైజర్ ఎం.నానిబాబు, ఆరోగ్య కార్యకర్తలు, పిహెచ్ సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


పాల్గొన్న ఎంపిహెచ్ఇఒ మల్లికార్జునుడు తదితరులు

పాలగుమ్మిలో కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం మండలం పాలగుమ్మి గ్రామంలో వైసిపి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరణ చేయడం పట్ల కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ మాట్లాడుతూ పేదలకు వైద్య విద్యను దూరం చేయలనే ఉద్దేశంతో నేటి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ముమ్మిడివరం, మండపేట నియోజకవర్గ వైసిపి పరిశీలకుడు చెల్లుబోయన శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల నిర్మాణం పిపిపి పద్ధతిలో చేయడం ద్వారా వైద్యానికి, వైద్య విద్యకి మధ్యతరగతి వారు సైతం దూరం కావలసి వస్తోంద అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ వైసిపి అధ్యక్షులు గుత్తుల చిరంజీవి, సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి, గోవ్వాల రాజేష్,సరేళ్ల రామయిఔష్ణ, దాసరి అరుణ డేవిడ్, చొల్లంగి సుబ్బిరాం, కేతా భానుతేజ, దొంగ బాలాజీ,ముష్ని రాఘవ తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి శ్రేణులు



విద్యార్థినులతో మాట్లాడుతున్న డిఇఒ

సఖినేటిపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

సఖినేటిపల్లి గ్రామంలో ఉన్న జడ్‌పి ఉన్నత పాఠశాలను డిఇఒ షేక్ షలీం బాషా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు విచ్చేసిన ఆయన పదవ తరగతి విద్యార్థులతో తరగతి గదిలో ముఖాముఖిగా మాట్లాడారు. విద్యార్థులకు తగిన సూచనలు చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రయివేటు పాఠశాలలకు మీటింగ్ ఏర్పాటు చేసి ఫీజులు, స్కూల్ వెహికల్స్ తదితర అంశాలపై చర్చించి హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుత రోజుల్లో బాలికలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, వీటిపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు తల్లిదండ్రులకు సదస్సులు నిర్వహించాలన్నారు. అనంతం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంల మీటింగ్ ఏర్పాటు చేసి బడి బాట కార్యక్రమం నిర్వహించి, విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. 'పది' పబ్లిక్ పరీక్షల్లో జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా ప్రణాళి కలతో ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ డి.కిషోర్ కుమార్, యం.వేంకటేశ్వరరావు, గెజిటెడ్ హెచ్‌ఎంలు కోలా వీరాస్వామీ, శ్రీధర్ కృష్ణ, ప్రయివేటు పాఠశాలల ప్రెసిడెంట్ దివ్వి నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా బాలల దినోత్సవం


అమలాపురం సివి.రామన్ పాఠశాలలో బాలల దినోత్సవం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రటాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. వివిధ పోటీల్లో విజేతలకు బహూమతులు అందించారు.

అమలాపురం: నెహ్రూ జయంతిని అమలాపురం లయన్స్ క్లబ్, సర్ సివి.రామన్ స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సివి.రామన్ స్కూల్ సహస్ర ఇంటర్నేషనల్ స్కూల్ నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అమలాపురం అధ్యక్షులు లయన్ సూదా గణపతి , సహస్ర ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ లయన్స్ క్లబ్ ఐపిపి లయన్ రవణం వేణుగోపాల్, లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ బెహరా హనుమంతరావు, సహస్ర ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ విక్టర్ పీటర్, ఆర్ఎస్‌యు ప్రెసిడెంట్ కె.నరేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఆదిత్య స్కూలులో.. అమలాపురం కామనగరువు ఆదిత్య స్కూల్ ప్రాంగణంలో బాలల దినోత్సవాన్ని స్కూల్ ప్రిన్సిపల్ రాంప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీ సుధా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** పట్టణంలోని మోడరన్ విద్యాసంస్థలలో నిరహించినకార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు నెహ్రూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జివి.రావు మాట్లాడుతూ నెహ్రూ ఆశయసాధనకు విద్యార్థులు కషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన గేయాలు అందరినీఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మోడరన్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు. **మండపేట:** జెడ్ మేడపాడు అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ సునీత, ఎఎన్ఎం వీరలక్ష్మి, మహిళా పోలీస్ బి. వేదమని, ఎంఎల్‌హెచ్‌పి విజయలక్ష్మి అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** వల్లూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఇఒ కె.తాతారావు, హెచ్ఎం చిట్టూరి వెంకట శ్రీధర్ తదితరులు పాల్గొని బాలల దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాణిక్యం, రామ తులసి, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు. **ఆలమూరు:** కండ్రిగపేట ఎంపిపి పాఠశాల విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఎలుగుబంట్ల శ్రీనివాస్ ఆర్థిక సౌజన్యంతో సుమారు రూ.5 వేలతో స్టీలు వాటర్ బాటిళ్లను ఎంపిడిఒ ఎ.రాజు, ఎంఇఒలు బి.అప్పాజీ, ఎస్.రాజు, వార్డు మెంబర్ బూరయ్య, కమిటీ సభ్యులు గోపి, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు, హెచ్ఎం అద్దరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు పిల్లి రాంబాబు, సిఆర్ఎంటి జ్యోతి పంపిణీ చేశారు. మండల పరిధి అన్ని పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సాంస్కతిక కార్యక్రమాల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఆలమూరు మండల కేంద్రంలోని శ్రీసిద్ధార్థ స్కూల్లో పాఠశాల డైరెక్టర్ కె.ముల్లారావు అధ్యక్షతన బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలలో భాగంగా చిన్నారుల వేషధారణలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ గుణశేఖర్, జెస్సీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** భీమనపల్లి శ్రీ శిరంగు రంగనాయకమ్మ జెడ్పి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం,ఎన్. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాకినాడ సహకార బ్యాంకు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ఉప్పలగుప్తం సహకార బ్యాంకు మేనేజర్ పిఎఆర్ఎన్ శర్మ, అసిస్టెంట్ మేనేజర్ ఎం.నరేష్ లు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీడీలు కామన మధుసూదనరావు, కరాటం ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** నేదునూరు పెద్దపేట ఎంపియుపి ప్రభుత్వ పాఠశాల నందు బాలల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో విహారయాత్రను నిర్వహిం చి విద్యార్థుల ఆటపాటలు నడుమ చిల్డ్రన్స్ డే వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలకు స్థానిక నాయకులు దాత మోత వెంకటేశ్వరరావు సమకూర్చిన సీలింగ్ ఫ్యాన్లను పాఠశాలకు బహూకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు. **రావులపాలెం:** మండల పరిధి పొడగట్లపల్లి లక్ష్మీపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త సంకు శ్రీలక్ష్మి, తల్లులు, బాలలు పాల్గొన్నారు. **మామిడికుదురు:** పాశర్లపూడి బాడవ హైస్కూల్లో ఇన్‌ఛార్జి హెచ్ఎం సిహెచ్.శ్రీధర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన బాలల దినోత్సవంలో జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు సూరు మేను శ్రీనివాసరావు వీరి తల్లితల్లి గంగామణి జ్ఞాపకార్థం రూ.3 వేలు విలువచేసే టెన్త్ విద్యార్థులకు జీవ శాస్త్ర స్టడీ మెటీరియల్ అందజేశారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇటీవల పాఠశాల స్థాయిలో వివిధ అంశాలపై నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్, వక్తృత్వం,ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. డ్రాయింగ్ క్రాఫ్ట్ పోటీలలో విద్యార్థులకు ఎం.ఫణికుమార్, జి. వెంకటేశ్వరరావుల ఆర్థిక సాయం తో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సి హెచ్.రమేష్‌బాబు, శిరీష పద్మావతి, కె.మణికృష్ణ, కె.అర్జున్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కామనగరువులోని ఆదిత్య స్కూల్లో బాలల దినోత్సవం


స్టీల్ బాటిల్స్ అందుకున్న విద్యార్థులతో ఆలమూరు ఎంపిడిఒ


నేదునూరులో పాఠశాలకు ఫ్యాన్లు బహూకరిస్తున్న వెంకటేశ్వరరావు


భీమనపల్లిలో బహుమతులు అందుకున్న విజేతలతో ఉపాధ్యాయులు


పాశర్లపూడి బాడవ హైస్కూల్లో విద్యార్థులకు జీవశాస్త్ర మెటీరియల్ అందజేత

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం


కొత్తపేటలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ బండారు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా లో గ్రంథాయ వారోత్సవారలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించారు ఈ వారోత్సవాలు ఈ నెల20వరకూ నిర్వహిస్తారు. ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్ని గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు.

అమలాపురం: స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయ వారోత్సవాల్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, 12వ వార్డు కౌన్సిలర్ కటోజు సన్నాయిదాస్ గ్రంథాలయ అధికారి జివిఆర్‌హెచ్ కె.వర్మ, గ్రంథాలయ సిబ్బంది, పోలీసుల సత్యనారాయణమూర్తి, గుత్తుల సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అల్లవరం తృతీయ శ్రేణి శేఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇళ్ళ శేషగిరిరావు, తహశీల్దార్ వివి.ఎల్ నరసింహారావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అల్లవరం శాఖ గ్రంథాలయాధికారి వి.ద్వారకామణి, ఎజిఎస్.ప్రకాష్ రావు, జి.స్వామి శ్రీనివాసు, ఆర్‌వి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట:** స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథ పాలకురాలు కుంచే సునీత ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ముందుగా సరస్వతీ దేవి, తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేశారు.. కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, పాలూరి సత్యానందం, విళ్ళ మారుతీ ప్రసాద్, తమ్మన సాయి ప్రసాద్, యెలిశెట్టి ప్రభాకర్, కూటమి నాయకులు పాల్గొన్నారు. **సఖినేటిపల్లి:** అంతర్వేదిపాలెంలోని గ్రంథాలయ వారోత్సవారల్లో సర్పంచ్ నల్లి లీలా సురేంద్ర కుమార్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వై.వెంకట లక్ష్మి, అంతర్వేదిపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం జె.కనకలింగేశ్వరరావు, బీర ఆశోక్, ఉపాధ్యాయులు చింతా శ్యామ్ బాబు, వి.సత్యనారాయణ పాల్గొన్నారు. **మామిడికుదురు:** స్థానిక శాఖ గ్రంథాలయంలో జ్యోతిప్రజ్వలన చేసి గ్రంథాలయ వారోత్సవాలను ఎంఇఒ-2 ప్రారంభించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సిహెచ్.కేశవరావు, ఎస్‌టియు నాయకులు కొమ్ముల వీర రాఘవరావు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎమ్ శ్రీరామచంద్రమూర్తి, జవహర్, ఎంఆర్‌పి మణికుమార్, గ్రంథాలయ అధికారి కెవిఆర్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి డి.శివ కుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సాకాశ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిడిఒ హెచ్.భానూజీ రావు, మాజీ వైస్ ఎంపిపి నెక్కంటి శ్రీరామ్ జీ, పాఠశాల హెచ్ఎం వంగాశ్రీనివాస్, డిప్యూటీ ఎంపిడిఒ బి.వరప్రసాద్,రిటైర్డ్ టీచర్ సిహెచ్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** ఉప్పలగుప్తం, భీమనపల్లి శాఖా గ్రంథాలయాలలో గ్రంథాలయ అధికారులు సలాది నాగేశ్వరరావు, నిమ్మకాయల శేషు కుమార్‌ల అధ్యక్షతన గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు.జాతీయ పతాకాలను సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిటిసి సభ్యురాలు దేశంశెట్టి నాగరత్నకుమారి ఆవిష్కరించారు. కార్యక్రమాలలో సొసైటీ అధ్యక్షులు ఆకేటి పెద్ద, నీటి సంఘం అధ్యక్షులు మంచెం బాబి, ఉపాధ్యక్షులు ఆకుల వెంకటరెడ్డి నాయుడు, గ్రామ పెద్దలు చిక్కం పెద్దబ్బులు, చిక్కం సూర్య మోహన్, గొలకోటి తాతాజీ, యాళ్ళ సత్తిబాబు, జంపన సుమన్ వర్మ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ వారోత్సవాలులు గ్రంథాలయ నిర్వాహకుడు శీలం నాగరాజు అధ్వర్యంలో జరిగాయి. ఈ వేడుకల్లో అభివద్ధి కమిటీ ఛైర్మన్ వీళ్ళ వీరాస్వామి జోగి రాంబాబు, శీలం వెంకటరమణ, పామునాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** పట్టణంలో ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎంఇఒ టి.వీర రాఘవరెడ్డి ప్రారంభించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా ఏదో ఒక సమయంలో గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలలో కొన్ని పుస్తకాలైనా చదవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. బాలలందరకీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠకులు మరియు వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు త్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు..


రామచంద్రపురం పట్టణంలో గ్రంథాలయ వారోత్సవాల సభ


ఉప్పలగుప్తం గ్రంథాలయ వారోత్సవంలో సర్పంచ్ కడిమి చిన్నవరాజు

నేరాలు ఘోరాలు

చైన్‌స్నాచర్ అరెస్ట్

ప్రజాశక్తి - అమలాపురం

చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిని నుంచి రూ.10 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం అమలాపురం జిల్లా ఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి రాహుల్ మీనా వివరాలను వెల్లడించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకున్న తరువాత సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సాధనాల వెంకటేష్ చైన్ స్నాచింగ్లకు పాల్పడుతున్నాడని తెలిపారు. దొంగిలించిన బంగారాన్ని తన అమ్మమ్మ ఇంటిలో సాధనాల వెంకటేష్ దాస్తూ అవసరం మేరకు ఖర్చు చేసుకుంటూ ఉండేవాడన్నారు. సాధనాల వెంకటేష్ ఐ.పోలవరం మండలం గుత్తెనదీవి స్వగ్రామమని, ఇతని అమ్మమ్మ ఊరు రాయవరం మండలం చెల్లూరని తెలిపారు.. శుక్రవారం పోలీసులకు కె.గంగవరం మండలం వెంకటాయపాలెం వద్ద పోలీసులు రెక్కి నిర్వహిస్తుండగా నిందితుడు వెంకటేష్ దొరికాడన్నారు. 2023–2025 మధ్య కాకినాడ, కరప, ద్రాక్షారామం, వెంటూరు ప్రాంతాల్లో వెంకటేష్ ఆరు చైన్ స్నాచింగ్‌లు చేసినట్టు దర్యాప్తులో తేలిందన్నారు. నిందితుడు మాస్క్, టోపీ ధరించి, తన మోటార్ సైకిల్ నెంబర్ ప్లేట్ మార్చి, ఫోన్‌ను ఫ్లైట్ మోడ్‌లో పెట్టి, స్కూటీపై వెళ్తున్న మహిళలను టార్గెట్ చేస్తూ వారి మెడలోని బంగారు చైన్‌లను లాక్కొని పరారవుతూ వచ్చాడన్నారు. అరెస్ట్ సమయంలో అతని వద్ద నుంచి బైక్, 112.784 గ్రాముల బంగారం (5 బంగారు తాడులు, 10 గ్రాముల బంగారు ముక్క) స్వాధీనం చేసుకున్నామ న్నారు. ఈ కేసును పరిష్కరించడానికి గాను 250 సిసిటివి కెమెరాలను పరిశీలించి, 5 ప్రత్యేక బృందాలతో పనిచేసి నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశామన్నారు. ఈ కేసుకు సంబంధించి రామచంద్రపురం సిఐ, ద్రాక్షారామం ఎస్ఐ, క్రైమ్ సిబ్బందిని ఎస్‌పి అభినందిం చారు. ఈ కేసు చేదనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ఎస్‌పి క్యాష్ రివార్డ్ అందించారు.

పాము కాటుకుతో మహిళ మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పాము కాటుకు గురై ఒక మహిళ మతి చెందిన సంఘటనపై పోలీసు కేసు నమోదు చేశారు. శుక్రవారం వారి వివరాల ప్రకారం వెలిచేరు గ్రామానికి చెందిన పల్లికొండ కుమారి(40) గురువారం రాత్రి సమయంలో పక్కింట్లో ఉన్న వారికి పాలు ఇవ్వడానికి వెళుతోంది. ఈ సమయంతో ఆమెను గుర్తుతెలియని పాము కాటుకు వేసినట్టు అనిపించడం తో వెంటనే విషయాన్ని భర్త అన్న వరానికి తెలియ జేసింది. వెంటనే ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి - సీతానగరం

మండల కేంద్రమైన సీతానగరంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. విఆర్ఓ నందీశ్వరరావు ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నారు. కైలాసగిరి ఇసుక రేవు నుంచి గొల్లల రేవు మీదుగా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందింది. అధికారులు తనిఖీకి వస్తున్నారనే సమాచారం తెలుసుకున్న కొందరు ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లు, అప్పటికే లోడ్ చేసిన ఇసుకను డంపింగ్ చేసి ఖాళీ ట్రాక్టర్లతో అక్కడి నుంచి వెళ్లిపోయారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - కరప

మండలంలోని జడ్.భావారం గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు గురువారం అర్ధరాత్రి దాడి చేశారు. ఈ దాడిలో 8 మందిని అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్ఐ టి.సునీత తెలిపారు. వారి నుంచి రూ.38 వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పి.మల్లవరంలో శుక్రవారం మహిళ మెడలో బంగారు పుస్తెలుతాడు దొంగలు చోరీ చేశారు. పోలీసు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక రంగా విగ్రహం వద్ద తెల్లవారు జామున వాకలి తుడుస్తున్న నూకల నాగమణిని మోటారు సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు వచ్చి గాడిమొగ ఎలా వెళ్లాలని అడిగారు. దారి చెప్పిన తరువాత వంగి తుడుస్తున్న మహిళ మెడలో 2 కాసుల బంగారు పుస్తెలు తాడును లాక్కుని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కోరంగి పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

జెసిబి, ట్రాక్టర్ల స్వాధీనం

ప్రజాశక్తి - గోపాలపురం

చింతలపూడి కాలువ గట్టులను అక్రమంగా తవ్వుతున్న జెసిబి, ట్రాక్టర్లను సీజ్ చేసినట్టు ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. శుక్రవారం గుడ్డిగూడెం సమీపంలో చింతలపూడి కాలువ మట్టి గట్లను అక్రమంగా తవ్వుతున్న సమాచారంపై జెసిబి, మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి బైండోవర్ చేసినట్లు తెలిపారు.

వైసిపి రాష్ట్ర గ్రీవెన్స్ ప్రధాన కార్యదర్శిగా సత్యకల్యాణి

ప్రజాశక్తి - ఆలమూరు

కలవచర్లకి చెందిన వైసిపి నాయకురాలు వనుం సత్యకల్యాణి రాష్ట్ర గ్రీవెన్స్ విభాగానికి సంబంధించి ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆమె తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయానికి భర్త వనుం గోవిందు (ప్రొఫెసర్)తో వెళ్లి వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి సహకారంతో ఈ నియామకం జరిగిందని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలి

ప్రజాశక్తి - రావులపాలెం

ప్రతీ రైతు ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యాన్ని విక్రయించుకొని మద్దతు ధరను పొందాలని రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ అన్నారు. శుక్రవారం గోపాలపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో 'పళ్లవారిపాలెం పంచాయతీ'

ప్రజాశక్తి - ముమ్మిడివరం



చిక్కం వెంకట పద్మజ, సర్పంచ్

గడచిన ఐదేళ్లలో రూ.2.10 కోట్ల వ్యయంతో పళ్ళ వారి పాలెం గ్రామాన్ని అభివృద్ధి చేశానని గ్రామ సర్పంచ్ పళ్ళ వెంకట పద్మజ శుక్రవారం'ప్రజాశక్తి'కి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటి వరకు పలు వార్డులలో రూ.20లక్షల వ్యయంతో ఏడు చోట్ల సిసి రోడ్లు నిర్మించామని అన్నారు. జల జీవన్ మిషన్ పనుల్లో భాగంగా 2786 మీటర్ల పైపులైను పనులు పూర్తి చేసి, 260 కుటుంబాలకు ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇచ్చామని అన్నారు. అలాగే రూ.20 లక్షల వ్యయంతో సచివాలయ భవనం, రూ.17.5 లక్షలతో వెల్ నెస్ సెంటర్, రూ.21.8 లక్షల వ్యయంతో రైతు భరోసా కేంద్రాలను నిర్మించామన్నారు. పల్లె పండగ నిధులు రూ.5.94లక్షలతో పళ్ళ వారుపాలెం, చింతలపూడి పాలెంలలో ఒక్కొక్క రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. మండల పరిషత్ నిధులు(15వ ఆర్థిక సంఘం) రూ.62 వేలతో శ్రీ వెంకటేశ్వర ఆలయం వద్ద సిసి రోడ్డు, అదే విధంగా రూ.కోటితో టెంపుల్ ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. రూ.3.5 లక్షల వ్యయంతో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్మాణ దశలో ఉందన్నారు. గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు స్థానిక ఎంఎల్ఎ, పార్లమెంటు సభ్యులు ద్వారా ఎంపి ల్యాడ్స్ నిధులు సేకరించిగ్రామాలలో మరిన్ని మౌలిక సదుపాయల కల్పనకు ప్రతిపాదనలు తయారు చేసి నివేదించామన్నారు. నిధు లు మంజూరైతే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టెందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు.



పి.గన్నవరం సొసైటీలో పశువుల దాణా అమ్మకాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి, ఛైర్మన్

పిఎసిఎల్‌లో పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి- పి.గన్నవరం

పి.గన్నవరంలో శ్రీ భువనేశ్వరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో రైతులకు పశువుల దాణా శుక్రవారం పంపిణీని ఎంఎల్ఎ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ముందుగా సహకార జెండా ఆవిష్కరించి 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు ప్రారంభించి సభ్యులు, రైతులతో కలిసి సహకార ప్రమాణ స్వీకారం చేయించారు. నాణ్యమైన పశువుల దాణా సొసైటీల ద్వారా పాడి రైతులకు అమ్మకాల పంపిణీ చేశారు. త్వరలోనే పి.గన్నవరం నియోజవర్గంలోని 26 సహకార సంఘాలకు అగ్రికల్చర్ డ్రోన్లను సబ్సిడీతో అందించేలా ప్రతిపాదన సిద్ధం చేశామన్నారు. రైతులకు సాంకేతిక సహాయం, ఆధునిక వ్యవసాయ సౌకర్యాలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో పి.గన్నవరం సొసైటీ ఛైర్మన్ సాధనాల వెంకట సత్య నారాయణ, వివిధ సహకార సంఘాల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, రైతులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



పొదలాడలో సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

రహదారుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-రాజోలు

రహదారుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాజోలు ఎంఎల్ఎ దేవ వర ప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదారులకు మహర్దశ వచ్చిందని ఆయన అన్నారు. రాజోలు మండలంలోని పొదలాడ గ్రామంలో గురువారం రూ.50 లక్షల ఎంజిఎన్ఆర్‌జిఎస్ నిధులతో పొదలాడ లాకు సెంటర్ వద్ద ఆర్అండ్‌బి రోడ్డు నుంచి ఒక కిలోమీటర్ సిసి రోడ్డును ఎంఎల్ఎ ప్రారంభించారు. 2019–24 మధ్య రాష్ట్ర రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంపై దష్టి పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అంతర్గత రహదారులతో పాటు ప్రధాన రహదారులను అభివద్ధి చేసి చూపించామన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజోలు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహన్ రావు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



అంబాజీపేటలో ఇరిగేషన్ స్టేట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకల్లో కూటమి శ్రేణులు

ఘనంగా వెంకటేశ్వరరావు పుట్టినరోజువేడుకలు

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట సెంటర్‌లో కూటమి శ్రేణులు ఆధ్వర్యంలో ఎపి ఇరిగేషన్ శాఖ డైరెక్టర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి కూటమి శ్రేణులకు పంచి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవలు అందించాలంటూ అభిలాషిస్తూ కూటమి శ్రేణులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కో–ఆర్డినేటర్ డివివి.సత్యనారాయణ, అంబాజీపేట ఎఎంసి ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, సొసైటీ చైర్ పర్సన్ అరిగెల సూరిబాబు, కొర్లపాటి డిల్లీ, అరిగెల బలరామ్మూర్తి, రవణం రాము, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, డి.సాయికష్ణ, సుంకర బాలాజీ, కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, కూటమి శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.



భీమనపల్లిలో సహకార జండా ఆవిష్కరిస్తున్న సొసైటీ అధ్యక్షులు ఆకేటి పెద్ద


సహకార సంఘాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని సహకార సొసైటీ అధ్యక్షులు ఆకేటి శ్రీనివాస్(పెద్ద) తెలిపారు. భీమనపల్లి సహకార సంఘం వద్ద శుక్రవారం 72 వ అఖిలభారత సహకార వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సప్త వర్ణ సహకార జెండాను సొసైటీ అధ్యక్షులు పెద్ద ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల సామర్థ్యం, జవాబుదారీ తనం, పారదర్శకత పెంపొందించేందుకు కంప్యూటరీరణ వైపు అడుగులు వేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి సభ్యుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, సొసైటీ డైరెక్టర్ బేసి గోపీకృష్ణ, నీటి సంఘ అధ్యక్షులు మంచెం బాబి, దేవస్థానం చైర్మన్ సూదా రామకోటి, సొసైటీ సభ్యులు ఆకుల వెంకటరెడ్డి నాయుడు, చీకట్ల సత్తి బాబు, డివి.రావు, యాళ్ల సత్తిబాబు, కోలపల్లి ఈశ్వర భగవాన్, దేశంశెట్టి మురళి,. అనంగేశ్వరరావు, జంపన సుమన్ వర్మ, సిఇఒ పి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

కాట్రేనికోన: మండల వ్యాప్తంగా ఉన్న ఏడు పిఎసిఎస్ కార్యాలయాలు వద్ద సహకార పతకాలను సంఘ చైర్మన్లు విష్కరించారు. అఖిలభారత సహకార వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఆయా పి ఎస్‌సిఎస్‌ల వద్ద నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో సంఘ ఛైర్‌పర్సన్లు టి.శ్రీనివాస్, నూకల మూర్తి, మంతెన సూరిబాబు రాజు తదితరులు పాల్గొన్నారు.



సాయిరామ్‌ను పూలమాలతో సత్కరిస్తున్న సర్పంచ్ తదితరులు

ఘనంగా సాయిరామ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

బండారులంక శ్రీ బాసిన విశ్వనాథం కళ్యాణ మండపంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరామ్ పుట్టినరోజు వేడుకను గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి గజమాలతో సాయిరామ్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమలాపురం కిమ్స్ హాస్పి టల్ వారిచే అభిమానులు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలనులను ఆయన ప్రారంభించారు. ఈ క్యాంపులో గైనకాలజీ, ఆర్థోపెడిక్, పిడియాట్రిక్, కంటి వైద్య, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు పిచ్చుక శ్యామ్, చింత శంకర్ మూర్తి, టిడిపి నాయకులు పెనుమాల ఏడుకొండలు,తులా రాంబాబు, కొల్లు అంబేద్కర్, కాసిన బాబి, బండి సుబ్బారావు, ఈతకోట రాజేష్, తుల సతీష్, పెనుమాల రమణ తదితరులు పాల్గొన్నారు.

మనోబంధు ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ నంద మనోబంధు ఫౌండేషన్ ప్రచార క్యాంపెయిన్ పోస్టర్‌ను కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మనోబంధు ఫౌండేషన్ జిల్లా రెడ్ క్రాస్ సభ్యులు డాక్టర్ శర్మ తదితరులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనోబంధు ఫౌండేషన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తు న్న క్యాంపైనింగ్ అక్టోబర్ 23 నుండి నవంబర్ 18 వరకు సామాజిక సేవా కార్యక్రమం కొనసాగుతొందని ఈ అవకాశాన్ని మతిస్థిమితం లేని అనాధలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి పి .ఎస్ శర్మ రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ బోస్

వైసిపి కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రయివేటీకరణ పట్ల వైసిపి ప్రజా ఉద్యమం చేపట్టామని ఎంపీ బోస్ అన్నారు. వైసిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిందని అది విజయవంతంగా కొనసాగుతోందని వివరించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ చింత అనురాధ, పార్టీ అబ్జర్వర్ చింతలపూడి శ్రీనివాసరాజు, రామచంద్రపురం పార్టీ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్, జిల్లా నాయకులు జక్కంపూడి విజయలక్ష్మి, మున్సిపల్ ఛైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని, మహిళ విభాగం నాయకులు ఎల్లమెల్లి సతీష్ కుమారి, నాయకులు వాసంశెట్టి శ్యామ్, పెట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-మామిడికుదురు

రాజ్యాంగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సమాయత్త సమావేశం నిర్ణయించింది భూపతి వెంకటపతి అధ్యక్షతన శుక్రవారం మామిడికుదురు అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నందు సమావేశము జరిగింది ముఖ్యఅతిథిగా విచ్చేసిన మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమర్తి రవి మాట్లాడారు. ఈ నెల 26న మూడు గంటలకు అంబేద్కర్ భవన్ అమలాపురం నందు రాజ్యాంగ దినోత్సవం సభ నిర్వహిస్తారన్నారు. సభకు ప్రజా సంఘాలు ప్రజాస్వామిక వాదులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఈ సమావేశం తీర్మానించిందన్నారు. ఈ సమావేశంలో బొంతు మణి రాజు, మానవ హక్కుల రాష్ట్ర కార్యదర్శి వేడిద రాజేష్, ముత్యాల శ్రీనివాసరావు, కలిగితి పల్లంరాజు, నూటుకుర్తి సత్యనారాయణ, భత్తుల జనార్ధన రావు, మట్టా సత్తిబాబు, జె.సత్యానందం తదితరులుపాల్గొన్నారు.



అనాతవరంలోని న్యాయ విజ్ఞాన సదస్సు లో మాట్లాడుతున్న జడ్జి

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రాజ్యాంగంలో పొందు పర్చబడిన బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని ముమ్మిడివరం మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా సూచించారు. మండలంలోని అనాతవరం పిఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రదానోపాధ్యాయిని కె.రాధ అధ్యక్షతన చిల్డ్రన్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు జడ్జి రహంతుల్లా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ భారత తొలి ప్రధాని చాచా నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవడం తో పాటు రాజ్యాంగం బాల బాలికలకు ప్రత్యేక హక్కులను కల్పించిందన్నారు. వాటి పరిరక్షణకు ప్రభుత్వాలు, పౌరులు చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిర్బంధ విద్యాహక్కు చట్టం ప్రకారం 14 ఏళ్ల లోపు బాల బాలికలంతా పాఠశాలల్లోనే ఉండాలని, వారిని పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా నేరమని, చట్ట ఉల్లంఘనకు పాల్పడిన వారికి కఠినంగా శిక్షిస్తామని వివరించారు. బాలబాలికలంతా చక్కని చదువులు చదివి ఉత్తమ పౌరులుగా దేశానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు ఎస్ఐ డి.జ్వాలాసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రతి ఒక్కరూ మధుమేహంపై అవగహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.దుర్గారావుదొర సూచించారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగర పంచాయతీ పరిధిలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో స్థానిక డిఎంహెచ్ఒ కార్యాల యం ఆవరణలో శుక్రవారం జరిగిన మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. అనంతరం శిబిరం లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బిఎస్‌కె ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సుమలత, వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత కోసమే డ్రంక్ అండ్ డ్రైవ్

ప్రజాశక్తి - ఆలమూరు

మండల పరిధిలోని వివిధ కూడళ్లలో రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ తమ సిబ్బందితో కలిసి శుక్రవారం రహదారి భద్రత కోసం ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌లు ధరించాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో ముగ్గురిపై కేసులు నమోదు చేశారు.

రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల, నర్సిపూడి సచివాలయాలలో రెవెన్యూ ఆధ్వర్యంలో జాయింట్ ఎల్‌పిఎంలకు సంబంధించి శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో సహాయ సంచాలకులు, సర్వే, భూ రికార్డులుడిప్యూటీ తహశీల్దార్ సిహెచ్.మంగపతి రావు మాట్లాడుతూ జాయింట్ ఎల్ పి ఎం లు ఉన్నట్లయితే రైతులు వెంటనే సబ్ డివిజన్ చేయించుకోవాలని దీని గడువు డిసెంబర్ నెలాఖరుతో ముగిస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య, కూటమి నేత నైనాల శ్రీరామచంద్రమూర్తి, కార్యదర్శి పి.వెంకటలక్ష్మి, వీఆర్వో సూర్య ప్రకాష్, సర్వేర్లు, రైతులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

కాకినాడకు చెందిన ఇనుగంటి అనిల్ కుమార్ సువర్ణ దంపతులు, వారి కుటుంబ సభ్యుల రూ. 10వేలు, ఆలమూరు మండలం మడికి చెందిన ముసునూరి శేషగిరి రావు వెంకట రాజేశ్వరి దంపతులు. కుటుంబ సభ్యులు బాలబాలజీ నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.25,116 విరాళముగా సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు శుక్రవారం తెలిపారు. దాతలు ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి శ్రీ స్వామివారి చిత్రపటములు అందజేసినారన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో వృద్ధులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో చలి తీవ్రత పెరుగుతున్న కారణంగా ఈ దుప్పట్లుఉపయోగ పడతాయన్నారు. వృద్ధులు ఏటువంటి ఇబ్బందులు పడకూడదని భావించి సర్పంచ్ రాంబాబు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని గ్రామస్తులు అన్నారు.